నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
శనివారం 18 నవంబర్ 2023 పేజీలు 8

### కర్నూలు ట్రిపుల్ఐటీకి
# మౌలిక సదుపాయాలు


ట్రిపుల్ ఐటీ సంస్థకు మౌలిక సదుపాయాల కల్పనపై వీడియో కాన్ఫరెన్స్లో సమీక్షిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. చిత్రంలో జిల్లా కలెక్టర్ సృజన, ఇతర అధికారులు

- చర్యలు తీసుకుంటున్నామన్న కలెక్టర్
- సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

**కర్నూలు, మేజర్న్యూస్ ప్రతినిధి:** జగన్నాథగట్టుపై ఉన్న ఐఐఐటిడిఎం సంస్థ కు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మిగతా 6లో

### శ్రీశైలంలో వైభవంగా
# కార్తీక మాసోత్సవాలు


5. ఊయల సేవలో స్వామి, అమ్మవార్లు

- క్షేత్రానికి వేలాదిగా తరలివస్తున్న భక్తులు
- భక్తుల రద్దీ దృష్ట్యా శని,ఆది, సోమవారాల్లో స్వామివారి స్పర్శ దర్శనం రద్దు

**శ్రీశైలం, మేజర్న్యూస్:** శ్రీశైలం మహాక్షేత్రంలో కార్తీక మాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.వేకువజాము నుంచే పాతాళగంగలో పుణ్యస్నా నాలు అవరించి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. భక్తుల రక్రి దృష్ట్యా శని,ఆది,సోమవారలో స్వామివారి అలంకరణ దర్శనం మాత్రమే కల్పించనున్నారు. ఉదయం మిగతా 2లో






### కొత్త రైల్వే లైనుపై
# కోటి ఆశలు

- డిసెంబరు నుంచి సర్వే పనులు
- కర్నూలు, నంద్యాల మధ్య తగ్గనున్న దూరం

**కర్నూలు, సూర్య ప్రతినిధి:** కర్నూలు నుంచి నంద్యాల మార్గంలో కొత్త రైల్వే లైను నిర్మాణంపై రెండు జిల్లాల ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు. ఈ రైల్వే లైను నిర్మాణం పూర్తయితే అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని భావిస్తున్నారు. అంతేగాక ప్రయాణీకులకు కూడా ఈ లైను ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆశిస్తున్నారు. కర్నూలు నుంచి నంద్యాల వరకు ఓర్వకల్లు మీదుగా కొత్త రైల్వే లైను నిర్మించాలని రైల్వే శాఖ ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి వారు ప్రతిపాదనలు పంపగా అందుకు ఆమోదించిన కేంద్రం సర్వే పూర్తి చేసి సమగ్ర నివేదికను సమర్పించాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులను ఆదేశించింది. దాంతో కర్నూలు సమీపంలోని దూపాడు నుంచి ఓర్వకల్లు మీదుగా బేతంచెర్ల వరకు కొత్త రైల్వే లైను నిర్మాణానికి సర్వే పనులు ప్రారంభించారు. దూపాడు నుంచి బేతంచెర్ల వరకు సుమారు 50కిలోమీటర్ల దూరం కొత్త రైల్వే లైను నిర్మిస్తే కర్నూలు నుంచి నేరుగా నంద్యాలకు రైళ్లు వెళ్లేందుకు మార్గం సుగమమవుతుంది. ప్రస్తుతం నంద్యాలకు వెళ్లే రైళ్లు డోన్ జంక్షన్ మీదుగా వెళ్తున్నాయి. దీని కారణంగా కర్నూలు నుంచి నంద్యాలకు వెళ్లేందుకు దాదాపు 110కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి సుమారు 3గంటల సమయం పడుతోంది. కర్నూలు నుంచి డోన్ మీదుగా నంద్యాల వెళ్లేందుకు రైలు ఇంజను డోన్లో దిశ మార్చు కోవాల్సి ఉంటుంది. ఇందుకు సుమారు 15 నుంచి 20నిమిషాల సమయం పడుతోంది. కొత్త రైల్వే లైను పూర్తయితే మిగతా 2లో




### మహిళలు రాజకీయంగా,
# ఆర్థికంగా ఎదగాలి

- 28 దేశాల్లో మహిళల పాలన
- 2024లో మహిళా చట్టం నమోదు చేయాలి
- మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలి
- మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు అక్కినేని వనజ


మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు అక్కినేని వనజ మాట్లాడుతున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** మోడీకి మహిళలు అంటే గౌరవం లేదని, పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి కూడా ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం మహిళల పట్ల మోడీకి ఉన్న గౌరవం ఏంటో అర్థమవుతోందని మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు అక్కినేని వనజ విమర్శించారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్హాల్లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ మహాసభల సందర్భంగా మహిళా సాధికారత లక్ష్యంగా మహా ప్రదర్శన నిర్వహించారు. ఈసభలకు ముఖ్య అతిథిగా జాతీయ నాయకురాఆలు అక్కినేని వనజ, సీపీఐ రాష్ట్ర సహ కార్యదర్శి ఉప్పల నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యద ర్శి రంగనాయుడు, మహిళా సమాఖ్య మిగతా 6లో

### నంద్యాల జిల్లా
# బీజేపీ కన్వీనర్ల నియామకం

- నంద్యాల కన్వీనర్గా అభిరుచి మధు
- అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సిద్ధం
- త్వరలో కేంద్ర పథకాలతో ప్రజల్లోకి

2లో


పురందేశ్వరితో అభిరుచి మధు

### కేసీ కెనాల్లో పడి
# ఇద్దరు విద్యార్థులు గల్లంతు

**కర్నూలు క్రైమ్, మేజర్న్యూస్:** నగరంలోని బుధవారపేటకు చెందిన పవన్కుమార్(13), సాయిచరణ్(15) విద్యార్థులు కేసీ కెనాల్లోని వినాయకఘాట్ వెనుక ఈతకు వెళ్లి గల్లంతు అయిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. 3వ పట్టణ సీఐ మురళీధర్రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. బుధవారపేటకు చెందిన పవన్కుమార్, సాయిచరణ్ ఏ క్యాంపు ప్రభుత్వ మిగతా 2లో

### అక్రమ ఆస్తుల కేసులో నంద్యాల ఆర్డీవో
# ఏవో అరెస్టు

- రూ.1,55,68,908 విలువ గల ఆస్తులు స్వాధీనం


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటాద్రి

**కర్నూలు క్రైమ్, మేజర్న్యూస్:** నంద్యాల జిల్లా ఆర్డీవో ఏవో సువర్ణకుమారి ఇళ్లలో జరిగిన సోదాల్లో రూ. 1,55,68,908ల మిగతా 2లో

సూర్య



## శ్రీశైలంలో వైభవంగా
# కార్తీక మాసోత్సవాలు



(మొదటిపేజీ తరువాయి)

నుంచే భక్తులు ఆలయ ఉత్తర మాడ వీధి వద్ద,దేవాలయం ప్రాంగణం ఎదురుగా ఉన్న గంగాధర మండపం వద్ద విశేష పూజలు నిర్వహించుకుని దీపారాధనలను జరిపారు.అలాగే పలువురు భక్తులు లక్షవొత్తుల నోములను నోచుకున్నారు. సాయంత్రం ఆలయ ధ్వజస్తంభం వద్ద శాస్త్రోక్తంగా ఆకాశదీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో డి.పెద్దిరాజు, అధికారులు,అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

**ఆది దంపతులకు కన్నుల పండువగా ఊయల సేవ**

లోక కళ్యాణం కోసం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున శ్రీస్వామి,అమ్మవార్లకు శుక్రవారం రాత్రి ఊయలసేవను వైభవంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం, పౌర్ణమి, మూల నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించి మహా గణపతి పూజ అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామి,అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించి తరువాత చివరగా ఊయలసేవ జరిపించారు. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామి,అమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరిగింది.



శ్రీశైలం దేవాలయం




కూచిపూడి నృత్యం చేస్తున్న కళాకారులు

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

కార్తీక మాసోత్సవాల సందర్భంగా పలు ధార్మిక,సాంస్కృతిక కార్యక్రమాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు శ్రీశైల దేవస్థానం ,జాతీయ సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ దక్షిణ ప్రాంతీయ కేంద్రం, బెంగళూరు వారి సంయుక్త నిర్వహణలో నిర్వహించబడు తున్నాయి. మరికొన్ని కార్యక్రమాలు దేవస్థానం పక్షాన ఏర్పాటు చేయబడుతున్నాయి. ఎన్సీఆర్టీ వారి సౌజన్యంతో ప్రఖ్యాత నాట్యకళాకారులు డా.పిల్లి. జాహ్నవి వారి బృందం,బిక్కవోలు వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన



కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.

**అన్నప్రసాద వితరణ పథకానికి రూ. లక్ష విరాళం**

భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ పథకానికి హైదరాబాద్ కు చెందిన మాణిక్యగడ్డం రూ.1,01,116 విరాళాన్ని దేవస్థానం పర్యవేక్షకులు మధుసూదన్ రెడ్డికి సమర్పించారు. ఈ సందర్భంగా దాతను శేష వస్త్రం లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.



కార్తీకదీపాలు వెలిగిస్తున్న భక్తులు



కార్తీకదీపాలు వెలిగిస్తున్న భక్తులు

# కొత్త రైల్వే లైనుపై కోటి ఆశలు

(మొదటిపేజీ తరువాయి)

కర్నూలు నుంచి ఓర్వకల్లు మీదుగా బేతంచెర్ల వరకు నేరుగా వెళ్లడమే కాకుండా లోకో రివర్సల్ (ఇంజను దిశ మార్చుకోకుండా) అవసరం ఉండదు. దీని కారణంగా సుమారు 30కిలోమీటర్ల దూరం తగ్గడమే కాకుండా లోకో రివర్సల్ కోసం వేచి ఉండే సమయం ఆదా అవుతుంది. దీంతో కర్నూలు నుంచి నంద్యాలకు కేవలం గంట నుంచి గంటన్నర లోపు చేరుకునే అవకాశం ఉంటుంది. ఈ లైను కారణంగా హైదరాబాదు నుంచి తిరుపతి, చెన్నై మార్గాలకు దూరం తగ్గడమే కాకుండా సమయం కూడా ఆదా అవుతుంది. హైదరాబాదు నుంచి తిరుపతి, చెన్నై, పాండిచ్చేరి, ఎర్నాకుళం, కోయంబత్తూరు తదితర ప్రాంతాలకు ప్రధాన మార్గంగా నల్గొండ, విజయవాడ, నెల్లూరు మార్గాన్ని వాడుతుండగా కొన్ని రైళ్లను మహబూబ్‌నగర్, కర్నూలు, డోన్, గుత్తి, కడప మీదుగా నడుపుతున్నారు. కొత్త రైల్వే లైను పూర్తయితే కర్నూలు, నంద్యాల, ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల మీదుగా ఏర్పడే కొత్త మార్గాన్ని ప్రధాన మార్గంగా నిర్వహించే అవకాశం ఉంది. దీని కారణంగా చెన్నై, కోల్‌కత్తా మార్గంలో రైళ్ల రద్దీ తగ్గి అక్కడ రైళ్లకు కూడా ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుందని అంచనా వేస్తున్నారు అంతేగాకుండా కర్నూలు నుంచి డోన్ మీదుగా బెంగుళూరు వెళ్లే రైళ్లకు కూడా సమయం చాలా వరకు ఆదా అవుతుంది. తిరుపతి, చెన్నై రైళ్లు దూపాడు నుంచి డైవర్షన్ తీసుకుంటాయి కాబట్టి కర్నూలు డోన్ మధ్య బెంగుళూరు మార్గంలో నడిచే రైళ్లకు ప్రస్తుతం ఉన్న పాసింగ్ ఇబ్బందులు దాదాపు తొలగిపోతాయి. ఇక హైదరాబాదు నుంచి గుంటూరు వెళ్లే రైళ్లకు మరో లైను కూడా కలిసివచ్చినట్లవుతుందని రైల్వే అధికారులు స్పష్టం చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో రైళ్ల దారి మళ్లింపునకు ఇది మంచి మార్గంగా రూపొందుతుందని వెల్లడవుతోంది. కర్నూలు నుంచి దూపాడు, ఓర్వకల్లు మీదుగా బేతంచెర్ల వరకు నిర్మించే కొత్త రైలు మార్గం పూర్తయితే పరోక్షంగా లక్షల మందికి ఉపాధి చేకూరుతుందని రైల్వే అధికారులు పేర్కొంటున్నారు. ఆదాయపరంగా రైల్వే శాఖకు కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ లైను పూర్తయితే గూడ్సు రైళ్ల సంఖ్య కూడా అత్యధికంగా పెరుగుతుందని వెల్లడిస్తున్నారు. ఇదిలా ఉండగా కొత్త రైల్వే లైను సర్వే పనులు మార్చి నాటికి పూర్తవుతాయని మే, జూన్ నెలల్లో కేంద్ర రైల్వే శాఖకు పూర్తి స్థాయి అంచనాలు నివేదిస్తామని రైల్వే అధికారులు వెల్లడిస్తూ ఆ తరువాత రైల్వే లైను మంజూరు, ఎంత కాలంలో పూర్తవుతుందన్న అంశంపై స్పష్టత వస్తుందని వెల్లడిస్తున్నారు. ఈ లైనుకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా త్వరితగతిన ఆమోదం లభిస్తుందని వారు ఆశిస్తున్నారు.

## కేసీ కెనాల్‌లో పడి
# ఇద్దరు విద్యార్థులు గల్లంతు

(మొదటిపేజీ తరువాయి)

పాఠశాలలో 8వతరగతి, 9వతరగతి చదువుతున్నారు. శుక్రవారం ఉదయం 10.30గంటల ప్రాంతంలో పాఠశాల నుంచి బయటకు వచ్చి వినాయకఘాట్ వద్దకు ఈతకు వెళ్లారు. నీటిప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఈత రాకపోవడంతో కొట్టుకపోయారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సాయిచరణ్ తల్లిదండ్రులు గోవిందమ్మ, తిమ్మప్ప, పవన్‌కుమార్ తల్లిదండ్రులు సూరిబాబుతో కలిసి కేసీ కెనాల్‌లో గాలించినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతికి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మురళీధర్‌రెడ్డి తెలిపారు.

## అక్రమ ఆస్తుల కేసులో
# నంద్యాల ఆర్డీవో ఏవో అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

విలువ ఆస్తులు, ఇళ్ల స్థలాలు, ఇళ్లు, కారు, బంగారు నగలు స్వాధీనం చేసుకున్నామని ఏసీబీ డీఎస్పీ వెంకటాద్రి తెలిపారు. శనివారం ఏసీబీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమాస్తుల కేసులో సువర్ణకుమారిని అదుపులోకి తీసుకొని కడప, నంద్యాల, కర్నూలు, ఓర్వకల్లు, హైదరాబాద్, బనగానెపల్లెలోని కొండపేటలోని ఇళ్లు, స్థలాలు, ప్లాట్లు, బంగారు నగలు, రూ.9,19,780ల నగదు, 630గ్రాముల బంగారు నగలు, 769గ్రాముల వెండి, కారు, రూ. 8లక్షల గృహోపకరణలు, రూ. 4లక్షల బ్యాంక్ బ్యాలెన్స్, ఒక స్కూటీ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆమెను అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఏసీబీ సీఐ తేజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పెరుగుతున్న ఎండు మిరపకాయల ధరలు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలులోని వ్యవసాయ మార్కెట్‌యార్డుకు ఎండు మిరపకాయలు పెద్ద ఎత్తున రైతులు తీసుకువస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 24,3192. హెక్టార్లు ఉండగా 59,139.8 హెక్టార్లలో ఎండు మిరపకాయలను సాగు చేశారు. శుక్రవారం మార్కెట్‌యార్డుకు 483సంచుల మిర్చిని రైతులు తెచ్చారు. 169క్వింటాళ్లు వచ్చాయి. ఎండు మిరపకా యల కనిష్ట ధర క్వింటం రూ.7,999లు, మధ్యస్థ ధర రూ.16,809లు పలికింది. ఎండు మిర్చి అత్యధిక ధర క్వింటం రూ.22,779లు వచ్చింది. రాబోయే రోజుల్లో మిర్చి ధరలు పెరిగే అవకాశం ఉంది.

# నంద్యాల జిల్లా బీజేపీ కన్వీనర్ల నియామకం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా బీజేపీ కన్వీనర్లను నియమించింది. నంద్యాల జిల్లా కన్వీనర్‌గా అభిరుచి మధు, ఆళ్లగడ్డ కన్వీనర్‌గా భూమా కిశోర్‌రెడ్డి, బనగానపల్లె బివి సుబ్బారెడ్డి, డోన్ రమణ, నందికొట్కూరు నాగేశ్వరరావు, పాణ్యం బైర్రెడ్డి నవీన్‌రెడ్డిలను కన్వీనర్లుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరీ నియామక పత్రాలను అందజేశారు. నంద్యాల నియోజకవర్గానికి సంబంధించి సీనియర్ నేత అభిరుచి మధును కన్వీనర్‌గా నియమించారు. అధిష్టానం ఆదేశిస్తే ఆయన పోటీకి సిద్ధమవుతున్నారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు. సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో రాష్ట్రంలో బీజేపీ బలపడేందుకు ప్రయత్నాలను మొదలు పెట్టింది. గతంలో జిల్లా అధ్యక్షులుగా ఉన్న బుడ్డా శ్రీకాంత్‌రెడ్డి పదవీ కాలం ముగియడంతో ఆయన స్థానంలో సీనియర్ నాయకురాలు మాజీ ఎమ్మెల్యే బైర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి కుమార్తె బైర్రెడ్డి శబరిని రాష్ట్ర అధ్యక్షురాలు నియమించారు. నంద్యాలలో ఆమె పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన విషయం పాఠకులకు విధితమే. బీజేపీ అనుబంధ సంస్థల ప్రతినిధులను ఆమె నియమిస్తూ వస్తున్నారు. రాష్ట్ర అధిష్టానం అసెంబ్లీ కన్వీనర్ల నియామకాలను చేపట్టింది. నంద్యాల కన్వీనర్‌గా నియమితులైన అభిరుచి మధు నంద్యాలలో గత 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారు. గతంలో టీడీపీలో కొనసాగిన ఆయన గత సార్వత్రిక ఎన్నిక ల తర్వాత బీజేపీలో చేరారు. అప్పటి నుంచి భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రతినిధులను కలుస్తూ వచ్చారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం పెద్దలు భారతీయ నమో సంఘ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించారు. కేంద్ర ప్రభుత్వాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళేందుకు ఆయన రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారు. నంద్యాల నియోజకవర్గంలో నంద్యాల, గోస్పాడు మండలాలతోపాటు నంద్యాల పట్టణంలో పర్యటనను నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా బుడ్డా శ్రీకాంత్‌రెడ్డితోపాటు అప్పట్లో పార్టీ పెద్దలతో ఆయనకు దూరం పెరిగింది. కొన్ని నెలల నుంచి ఆయన పార్టీలో కొనసాగుతూనే నంద్యాల జిల్లా రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. టీడీపీలో కొనసాగే సమయంలో అభిరుచి సేవా సమితి పేరిట సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు.

నంద్యాల టీడీపీలోని కొందరు పెద్దలతో విభేదాలు రావడంతో అధిష్టానం దృష్టికి తీసుకొని వెళ్ళారు. టీడీపీ రాష్ట్ర పెద్దలతో ఆయనకు మంచి సంబంధాలు ఉండటంతో పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తూ వచ్చారు. రాష్ట్రంలో అధికారం మారడంతో ఆయన బీజేపీ కండువా కప్పుకున్నారు. కన్నా లక్ష్మీనారాయణ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నప్పుడు అభిరుచి మధును నంద్యాల నియోజకవర్గ కన్వీనర్‌గా నియమించారు. జిల్లా అధిష్టానానికి ఆయనకు మధ్య విభేదాలు పొడ చూపాయి. గత కొద్దికాలంగా ఆయన నంద్యాలకు దూరంగా ఉంటూ బీజేపీ పెద్దలతో మంచి సంబంధాలను పెంచుకుంటూ వచ్చారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడటంతో బీజేపీ అధిష్టానం అభిరుచి మధుకు మరోసారి కన్వీనర్ పగ్గాలను అప్పగించింది. త్వరలోనే ఆయన నంద్యాలలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళేందుకు నియోజకవర్గ పర్యటనకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# గ్రంథాలయంలో కవి సమ్మేళనం


కవులను సత్కరించిన దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణలలోని గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి బషీర్ అహ్మద్ ఆధ్వర్యంలో 56వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారంనాడు కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కవులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఎన్.ఎం.డి రఫీ, అధ్యాపకులు హరినాథ్ గౌడ్, ప్రసాద్ పాల్గొన్నారు. కవి శ్రీరాములు గ్రంథాలయ ఉపయోగాలు గ్రంథాలయ ఏర్పాటు పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఎన్.ఎం.డి రఫి గాడిచర్ల జీవిత చరిత్రను కవిత్వం రూపంలో విద్యార్థులకు వివరించారు. దేశానికి వెన్నముక అయిన రైతులు భారతదేశం శీర్షిక కవిత్వాన్ని వివరించారు. దుర్గాప్రసాద్ గ్రంథాలయంలోని సంస్కృతి సాంప్రదాయాలను వివరించారు. ఈ సందర్భంగా కవులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్ రెడ్డి, శివరామ రెడ్డి, మాధవి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందలేదు

**– లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కైలాస్‌నాయక్**


నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్** : గడిచిన నాలుగున్నరేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంట గిరిజనులు, లంబాడీలకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందలేదని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కైలాస్‌నాయక్ ఆరోపించారు. శుక్రవారం నగరంలోని లంబాడీ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కైలాష్‌నాయక్ మాట్లాడుతూ మంచి చదువులు చదువుకున్న గిరిజన యువతకు ఉద్యోగవకాశాలు కల్పించలేదన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులను పూర్తిగా నిలిపివేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో గిరిజనులకు రాజకీయపరంగా ప్రాధాన్యత కల్పించాలన్నారు. అనంతరం నంద్యాల జిల్లా కన్వీనర్లను ఎన్నుకొని నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్‌నాయక్, దేవావత్, రవినాయక్, రత్నవత్, నాగరాజునాయక్, రత్నవత్‌సోమునాయక్, శ్యామ్‌నాయక్, చరణ్‌నాయక్, మల్లికార్జున్‌నాయక్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో విఆర్ఓ దంపతులకు గాయాలు

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం గుబగుండం గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం శుక్రవారం సాయంత్రంచోటుచేసుకుంది.ఆళ్లగడ్డలోని ఎనిమిదవ సచివాలయం నందు పనిచేస్తున్నటువంటి విఆర్ఓ ఆదిలక్ష్మి నంద్యాలలో కలెక్టర్ ఆఫీస్ నందు సచివాలయాల సిబ్బంది అందరికీ నిర్వహించిన బి ఎల్ ఓ మీటింగ్ పూర్తిచేసుకుని వస్తుండగా ఆళ్లగడ్డ దగ్గరలోని పేరాయి పల్లెమెట్ట దగ్గరగుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. అటుగా వెళుతున్న వాహనదారులు 108 వాహనానికి ఫోన్ చేసి అక్కడ గాయపడి ఉన్న వారిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు వారి స్థితిని చూసి మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు గాని ఇంకా అవసరమైతే మెరుగైన వైద్యం కోసం కర్నూల్ కానీ తరలించే అవకాశం ఉన్నట్లు ప్రభు త్వాసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాత తెలిపారు.ప్రమాదం జరిగిందని తెలుసుకొని వచ్చిన తాసిల్దార్ హర నాథరావు ,మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు అక్కడికి వచ్చి వారిని చూసి ఆళ్లగడ్డ లోని ప్రభుత్వ ఆస్పటల్ నందు మెరుగైన వైద్యం లేకపోవడంతో నంద్యాలకు రెఫర్ చేశారని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తెలిపారు.వీఆర్వో ఆదిలక్ష్మి తో పాటు ఆయన భర్త నరసింహారెడ్డి గాయపడినట్లు తెలియజేశారు.

# బోడబండలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండలం బోడబండ గ్రామంలో శ్రీ తాండ నాగమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అభిషేకం, హోమం తదితర పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.భక్తులు విశేష పూజలు నిర్వహించారు.భక్తులకుఅన్నదానంనిర్వహించారు.కార్యక్రమంలోగ్రామపెద్దలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రానికి మంచి రోజులు

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** రాష్ట్రం ప్రగతి పథంలో నడవాలన్నా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నా సి.ఎంగా చంద్రబాబునాయుడిని గెలిపించుకోవాలని ఇందిరానగర్ టీడీపీ యువ నాయకుడు అమరసాని రవి కుమార్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని బుర్రారెడ్డిపల్లె గ్రామంలోని ఇందిరా నగర్ నందు బాబు షూరిటి – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న వైసీపీ రాక్షస ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వైసీపీ అధికారం చేపట్టినాటి నుండి అన్ని వర్గాల వారికి ఇబ్బందులు పెట్టారని రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక, మట్టి, మద్యం తదితర మాఫియాలు ఎక్కువయ్యాయని అన్నారు. రాష్ట్ర బాగు ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం చంద్రబాబునాయుడు మీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం ప్రారంభించారని దీని కోసం మహిళలు, రైతులు, యువకులతోపాటు అన్ని వర్గాల వారికి అనేక ప్రయోజనాలు చేకూర్చేలా మిని మేనిఫెస్టో ప్రకటించారన్నారు. సంక్షేమ పథకాలకు మారుపేరు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే చేసే కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనాయకుడు అమరసాని రవి కుమార్, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్య పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం


సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్న డీటీఎఫ్ నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారించడంలో పూర్తిగా విఫమైందని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిమ్మప్ప అన్నారు. అయితే విద్యారంగంలో నెల కొన్న సమస్య పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేస్తున్నామని ఆయన తెలిపారు. శుక్రవారం డీటీఎఫ్ బృందం వేముగోడు, పుట్టపాశం, చిన్నవ రివీడు, కులుమాల, హెచ్ కైరవాడి, చిన్నమరివీడు, పెద్దమరివీడు, గోనెగండ్లలోనిపాఠశాలలను వారు సందర్శించారు.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుక ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదిన జీతాలు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తి గా విఫమైందని వారు విమర్శించారు. పాఠశాలలను విలీనం కోసం తీసుకువచ్చిన జీవో 117, 128,84,85 లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రథమ స్థాయిలో 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు, ప్రాథమికోన్నత పాశాలలో 30 మందికి ఒకరు, ఉన్నత పాఠశాలలో 40 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు నియమించాలన్నారు. ఎంటీఎస్ ను రద్దు చేసి రెగ్యూలర్ ప్రతిపదికను నియామకాలు చేపట్టాలన్నారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిటిఎఫ్ మాజీ అధ్యక్షుడు వీరన్న, వీజీ వెంకటరాముడు, గంగాధర్, ఆంజనేయమూర్తి పాల్గొన్నారు.

# శ్రీ గుండం మల్లికార్జునస్వామి క్షేత్రంలో వృషభాల బలప్రదర్శన

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని పసుపల గ్రామ సమీపంలో గల శ్రీ గుండం మల్లికార్జునస్వామి క్షేత్రం నందు కార్తీక కడసోమవారం సందర్భంగా డిసెంబరు 11వ తేదీన ఆరుపళ్ల లోపు వృషభాల బలప్రదర్శణ నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త పి. రాజేశ్వరప్ప తెలిపారు. మొదటి బహుమతి 60వేలు, రెండవ బహుమతి 50వేలు, మూడవ బహుతి 40వేలు, నాల్గవ బహుమతి 30వేలు, ఐదవ బహుమతి 20వేలు, ఆరవ బహుమతి 15వేలు, ఏడవ బహుమతి 10 వేలు, ఎనిమిదవ బహుమతి 9వేలు, తొమ్మిదవ బహుమతి 8వేలు, పదవ బహుమతి 7వేలు, పదకొండవ బహుమతి 6వేలు, పన్నెండవ బహుమతి 5వేలుగా నిర్ణయించడం జరిగింది. వీటితోపాటు ఉత్తమ జత మరియు టీముకు 20వేల రూపాయల ప్రోత్సాహక బహుమతి ఉత్తమ డ్రైవర్‌కు 10వేల రూపాయల ప్రోత్సాహక బహుమతి, ఉత్తమ గొలువు మరియు రాడ్ వారికి 5వేల రూపాయల ప్రోత్సాహక బహుమతి అందివ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి బి. చిరంజీవి యాంకర్‌గా వ్యవహరిస్తారని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది.

# రాష్ట్ర స్కూల్‌గేమ్స్ హ్యాండ్‌బాల్ విజేతలు వీరే..

**కర్నూలు, పశ్చిమగోదావరి జట్లు**


ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** 67వరాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ –19 హ్యాండ్‌బాల్ పోటీల్లో బాలుర విభాగంలో కర్నూలు, బాలికల విభాగంలో పశ్చిమగోదావరి జిల్లా జట్లు విజేతలుగా నిలిచి ట్రోఫీలు కైవసం చేసుకున్నాయి. కర్నూలు జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక బి.క్యాంపు క్రీడా మైదానంలో రెండురోజులపాటు జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్ హ్యాండ్ పోటీలలో భాగంగా శుక్రవారం బాలుర విభాగంలో ఫైనల్స్ పోటీల్లో కర్నూలు జిల్లా జట్టు విజయనగరం జిల్లా జట్టుపై 22–15గోల్స్ తేడాతో గెలువగా, బాలికల విభాగంలో పశ్చిమ గోదావరి జిల్లా జట్టు ప్రకాశం జిల్లాజట్టుపై 7–1గోల్స్ ఆధిక్యతతో గెలిచింది. కాగా బాలుర విభాగంలో నెల్లూరు జిల్లా జట్టు మూడవ స్థానంలో, కృష్ణా జిల్లా జట్టు 4వ స్థానంలో నిలిచియి. బాలికల విభాగంలో గుంటూరు జట్టు 3వ స్థానంలో, చిత్తూరు జట్టు 4వ స్థానంలో నిలిచాయి.

**విజేతలకు ట్రోఫీ, పతకాలు ప్రధానం :** 67వ రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ హ్యాండ్‌బాల్ అండర్–19 విజేతలకు అతిథులు పథకాలు, ట్రోఫీలు బహుకరించారు. బి.క్యాంపు క్రీడా మైదానంలో శుక్రవారం సాయంత్రం ఏర్పా టు చేసిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర స్కూల్ గేమ్స్ హ్యాండ్‌బాల్ పోటీల పరిశీలకులు పి.విజయ్ ఎకుమార్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మినారాయణ, హుసేన్, రాష్ట్ర రగ్బీ సంఘం కార్యదర్శి రామాంజనేయు లు, జిల్లా స్కూల్‌గేమ్స్ నిర్వాహక కార్యదర్శి జోసెఫ్ లక్ష్మయ్య, జిల్లా పీఈటీల సంఘం కార్యదర్శి వెంకటే శ్వర్లు, అడ్వైజర్ విజయ్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు చంద్రశేఖర్, పద్మలత, విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ సహాయ కార్యదర్శులు శేఖర్, ఎండిబాష, రాజశేఖర్, సిరాజ్, అస్లాం, శ్రీనివాసులు, నరసింహ, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**– పోలీసు దర్బార్‌లో జిల్లా ఎస్పీ**


ఏఆర్ సిబ్బందికి భరోసానిస్తున్న జిల్లా ఎస్పీ

**నంద్యాలక్రైం, మేజర్‌న్యూస్ః** పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి హామీనిచ్చారు. నంద్యాల జిల్లా సాయుధ పోలీసు బలగాలతో నెలకోసారి పోలీసు దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సాయుధ పోలీసు బలగాలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తనతో పంచుకోవాలన్నారు. సిబ్బంది దయనందిన విధుల్లో బందోబస్తు, పికెట్ డ్యూటీలు, సరండర్ సెలవులు, జీపీఎఫ్ రుణాలు, ఏపీజీ ఎల్ఐసి బాండ్లు, కో ఆపరేటివ్ రుణాలలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ హామీనిచ్చారు. ఏఆర్ పోలీసుల విధులు సవాళ్లతో కూడుకున్నవని అయితే ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. యాడ్ సిబ్బందికి మెడికల్ క్యాంపులు నిర్వహించి అన్నిరకాల పరీక్షలు చేయిస్తామన్నారు. సిబ్బంది ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిచ్చి వారు ఆరోగ్యంగా ఉండడానికి యోగా, ధ్యానం గురించి త్వరలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. సిబ్బంది తాము ఉద్యోగంలో చేరేముందు శిక్షణలో నేర్చుకున్న త ర్ఫీదు అంశాలను గుర్తు చేసుకుంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. తమ సంక్షేమం పట్ల జిల్లా ఎస్పీ తీసుకుంటున్న సహకారానికి యాడ్ సిబ్బంది సంతోషం వ్యక్త పరుస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ వెంకటరాముడు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ జెవీ సంతోష్, ఏఆర్ డీఎస్పీ రంగముని, ఆర్ఐలు శ్రీనివాసులు, మంజునాథ్, ఆర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు
# ఆటల పోటీలు

**గడివేముల, మేజర్‌న్యూస్ః** గడివేముల గ్రంథాలయ శాఖ నందు శుక్రవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శ్రీ రాజ రాజేశ్వరి స్కూల్ విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వెంటనే బహుమతులను అందించారు. అనంతరం స్కూల్ విద్యార్థులతో స్వాతంత్ర్య ఉద్యమంపై ఉపన్యాసాల రూపంలో చెప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వర రెడ్డి, శ్రీ రాజరాజేశ్వరి హైస్కూల్ టీచర్లు పాల్గొన్నారు.


స్వాతంత్ర్య ఉద్యమంపై ఉపన్యాసం ఇస్తున్న విద్యార్థులు

## ఏపీ త్వైకాండో ఛాంపియన్షిప్ పోటీలలో ఎల్ కె ఆర్ స్కూల్ కు పతకాల పంట

బంగారు,వెండి, రజత పతకాలు సాధించిన ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు



బంగారు,వెండి, రజత పతకాలు సాధించిన ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఈనెల నవంబర్ 15వ తేదీన గుంటూరు జిల్లా రేపల్లె పట్టణంలో జరిగిన ఏపీ త్వైకాండో ఛాంపియన్షిప్ 2023-24 పోటీలలో ఎల్కెఆర్ గోబల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అద్భుత విజయం సాధించారు.ఈ పోటీలలో 12 మరియు 14 విభాగాలలో ఎల్ కె ఆర్ గోబల్ స్కూల్లో 5వ తరగతి చదువుచున్న విద్యార్థిని జూపల్లి రిషిక ఈ పోటీలలో అత్యంత ప్రతిభ ప్రదర్శించి స్వర్ణ పతకం సాధించింది.స్వర్ణ పథకం సాధించిన విద్యార్థినీ జూపల్లి రిషిక ను ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ జే.కళ్యాణ్ కుమార్ రెడ్డి అభినందించారు .అంతేకాకుండా అండర్ 12పోటీలలో5వ తరగతి చదువుచున్న బద్రీనాథ్ మరియు అండర్ 14 విభాగంలో7వతరగతి చదువుతున్న రిషి ,అఖిల్ వెండి పతకాలు సాధించారు అంతేకాక 6వ తరగతి చదువు చున్న అమృత ,సాయిగౌతమి, 1వ తరగతి చదువుచున్న మహదేవ్ రజత పతకాలు సాధించారు. విద్యార్థులకు రేపల్లెలో ఏపీ స్టేట్ పౌండ్స్ త్వైకాండో కోచ్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పతకాలను అందజేశారు. అనంతరం పతకాలు సాధించిన విద్యార్థులను ఎల్ కె ఆర్ గోబల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కళ్యాణ్ కుమార్ రెడ్డి మరియు పాఠశాల ప్రిన్సిపల్ సనత్ కుమార్ ఘనంగా సన్మానించారు .ఈ విజయానికి కృషి చేసిన త్వైకాండో కోచ్ వాణి విశ్వనాథ్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీ మహబూబ్ పాషా, ఏవో బాబి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన వైసీపీ సోషల్ మీడియా సభ్యులు



ఎమ్మెల్యే చేతులు మీదుగా విడుదల చేయిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 21వ తేదీన (మంగళవారం) కర్నూలులో జరిగేజిల్లా వైస్సార్సీపీ సోషల్మీడియా విభాగ ఆత్మీయ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డికి ఆహ్వానించారు.ఈమేరకు అయన చేతులు మీదుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం కరపత్రాలను విడుదల చేయించారు. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఇంద్రసేన రెడ్డి, కో కన్వీనర్ మధుశేఖర్, ఎమ్మిగనూరు అసెంబ్లీ కన్వీనర్ మన్సూర్ బాషా, పట్టణ మరియు మండల కన్వీనర్లు రవికుమార్, షరీఫ్, ఆసీఫ్, కో కన్వీనర్లు కళ్యాణ్, వీవేక్ తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్ట పరిహారం కోసం ఆర్బీకేలో పేర్లు నమోదు చేసుకోవాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం గోనెగండ్ల మండలంను కరువు మండలంగా ప్రకటించింది. కావున పంటనష్టపరిహారం కోసం తమ పేర్లను దగ్గరలో ఉన్న ఆర్బీకే కేంద్రాలలోనమోదుచేసుకోవాలని రైతులను ఏడీఏ మహమ్మద్ఖాద్రీ, ఏవో హేమలత కోరారు.శుక్రవారం మండల ఆర్బీకే కేంద్రాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వారు మట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో పంట నష్టం జరిగిన రైతులు తమ పేర్లను బ్యాంక్ అకౌంట్ బుక్, పట్టాదారు పాసుపుస్తకము, ఆధార్కార్డును స్థానిక ఆర్బీకే కేంద్రంలో ఈనెల 20 తేది లోపు అందజేయాలని కోరారు. ఈ విషయాన్ని ప్రతి గ్రామంలో ఎంపీఈ వోలు రైతులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ

## గ్రామాల్లో కనిపించని అభివృద్ధి- టీడీపీ మాజీ ఇంఛార్జీ కృష్ణమ్మ

**– వైసీపీ హయాంలో అభివృద్ధి శూన్యం**

**ఆదోని రూర ల్, మేజర్న్యూస్ :** గ్రామాల్లో కనిపించని అభివృద్ధి, వైసీపీ హాయాంలో అభివృద్ధి శూన్యమని టీడీపీ మాజీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం సంతేకూడ్లూరు గ్రామంలో బాబు షూరిటీ కార్యక్రమంలోభాగంగా, ఆమె మాట్లాడుతూ, ప్రజల వద్దకు వెళ్ళి టీడీపీ సూపర్ సిక్స్ మెనూఫెస్టోను ప్రజలకు వివరించారు. 2024లో టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు అనేక విధాలుగా మంచి జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం కింద చదువుకునే ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు సంవత్సరానికి రూ.15వేలు, ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి మురళీ, తెలుగు యువత ఉపాధ్యక్షుడు గుడిసె రామకృష్ణ, సాధిక్ వలి, సంతేకూడ్లూరు రాఘవరెడ్డి, బాబురావు, లక్ష్మీకాంత్రెడ్డి, చిరంజీవి, సురేష్, బాలరాజు, శాంతరాజు, వీరేష్, సంతేకూడ్లూరు గ్రామ నాయకులు మహాలింగ, సిద్ద, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు పథకాలను వివరిస్తున్న కృష్ణమ్మ

## తప్పులు లేకుండా నివేదిక తయారు చేయాలి



మాట్లాడుతున్న వైసీపీ యువనేత ప్రదీప్రెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్న్యూస్ :** తప్పులు లేకుండా పంటనష్ట పరిహారం నివేదికను తయారు చేయాలని వైసీపీ నేత ప్రదీప్రెడ్డి వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు విశ్వనాథ్, మండల కన్వీనర్ భీమ్రెడ్డిలు, మండల వ్యవసాయ అధికారి గణేష్లు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంత్రాలయం మండలంలో 8వేల 189 హెక్టార్లలో అగ్రికల్చర్ సాగు చేశారు. అందులో హార్టికల్చర్ కింద 6వేల ఏకరాలు సాగు చేసినట్లు అధికారులు తెలిపారు. పంట నమోదు 11వేల 515మంది రైతులు చేసుకున్నారు. ఈనెల 23వ తేది లోపు పంటనష్టపోయిన రైతుల జాబితాను తయారు చేసి గ్రామ సభ నిర్వహించాలన్నారు. వెంటనే ఆ నివేదికను ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. వేరుశెనగ, పత్తి, మిరుప, ఉల్లి పంటలు నష్టపోయిన రైతులకు హెక్టార్కు రూ.17వేలను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. జొన్న, రాగి, సజ్జ పంటలకు రూ.8వేల 500లు, కంది పంటకు రూ.10వేలు, మొక్కజొన్న పంటకు రూ.12వేల 500ల ప్రకారం చెల్లిస్తుందన్నారు.

## సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం తనిఖీ..

**డోన్,మేజర్ న్యూస్ :** సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ శుక్రవారం డోన్ రైల్వే స్టేషన్ ను తనిఖీ చేశారు .గుంతకల్ డి ఆర్ ఎం మనీష్ అగర్వాల్ ,డోన్ స్టేషన్ మాస్టర్ వెంకటేశ్వర్లతో కలిసి రైల్వే స్టేషన్ లోని టికెట్ కౌంటర్, స్టాల్స్, కంట్రోల్ రూమ్స్, స్టేషన్ పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు .అదేవిధంగా డోన్ రైల్వే స్టేషన్ పరిధిలో జరుగుతున్న వివిధ పనుల గురించి అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి వాటివివరాలను స్థానిక అధికారులతో అడిగి తెలుసుకున్నారు. కాచిగూడ నుంచి బెంగళూరు వెళ్లే వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు డోన్ జంక్షన్లో ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ,వైస్ చైర్మన్ హరికిషన్లు ఆయనకు వినతి పత్రం సమర్పించారు.



## బస్సు యాత్రను విజయవంతం చేయాలి

**పత్తికొండ టౌన్, మేజర్న్యూస్ :** పత్తికొండలో శనివారం జరిగే సామాజిక సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ, సామాజిక బస్సు యాత్ర ఆర్అండ్బి అతిథి గృహం నుండి గుత్తి సర్కిల్లో ముగిస్తుందన్నారు. ఈ బస్సు యాత్రలో నాయకులు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎమ్మెల్యేతోపాటు డిప్యూటీ సీఎం మైనార్టీ శాఖ మంత్రి అంజాద్ బాష, అటవీ విద్యుత్శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, కార్మిక శాఖమంత్రి గుమ్మనూరు జయరాం, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజినీ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, రాజ్యసభ సభ్యులు మస్తాన్రావు,ఎమ్మెల్సిరమేష్యాదవ్ బస్సుయాత్రలో పాల్గొంటారన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## ఫిట్ ఇండియా వారోత్సవాలు నిర్వహించండి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్ :**

ఈ నెల 20వతేదీ నుంచి 25వతేదీ వరకు ఫిట్ ఇండియా వారో త్సవాలను నిర్వహించాలని డీఈవో రంగారెడ్డి తెలిపారు. ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 20 వతేదీన స్పోర్ట్సడే, 21న క్విజ్, వ్యాసరచన పోస్టర్ తయారీ పోటీలు, 22న స్వదేశీ ఆటలు, 23న మొబైల్ ఫిట్నెస్ అసెస్మెంట్, 24న యోగా ధ్యానం, 25న పేరెంట్స్ టీచర్స్, విద్యార్థుల సమావే శం నిర్వహించారు. ఫిట్నెట్ ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాలు జరపాలని డీఈవో ఆదేశించారు.

# ప్రతి గడపలో సంక్షేమ పరవళ్ళు..ఎమ్మెల్యే గంగుల నాని

**ముగిసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం**

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని మల్లీవేముల సచివాలయ పరిధిలోని నగలపాడు రాజోల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సర్పంచ్లు ఈదుల సరోజమ్మ ,ఈదుల దస్తగిరి రెడ్డి మండల ఉపాధ్యక్షురాలు ఆశీర్వదమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పాల్గొని లబ్ధిదారులతో ఆప్యాయంగా పలకరిస్తూ అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకుంటూ వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాతో పాటు గడపగడపకు సంక్షేమ పథకాలు పరవాళ్ళు తొక్కుతున్నాయని, ప్రభుత్వ పాలన సంతృప్తిని ఇస్తున్నాయని ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్య గంగుల బిజేంద్రారెడ్డి ఉందిప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూప్రజల సమస్యల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం చేపట్టడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ ఫలాలు ప్రజలకు ఏ రీతిలో అందుతున్నాయి, ఎంత మంది తీసుకుంటున్నారు, పథకాలు ద్వారా ఎంత మంది లబ్ది పొందుతున్నారు. అన్న విషయాలపై ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతుందని,అదేవిధంగా ప్రజలకు కావలసిన ధృవీకరణ పత్రాలు కోసం వివిధ రకాల కార్యాలయాలు చుట్టూ తిరగకుండా తమ తమ పరిధిలో ఉన్న సచివాలయాలలోనే ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు తెలిపారు. నేటీతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగిసిందని తెలిపారు. ప్రజలకు ఏ సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే వెనువెంటనే పరిష్కరించేందుకు మీకు నేను కృషి చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే తెలియజేశారు.ఇన్ని రోజులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని తమకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలుతెలియజేసుకుంటున్నానని ఈసందర్భంగా ఎమ్మెల్యేనాని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి, రాష్ట్ర ముస్లిం మైనార్టీ, సెల్ ప్రధాన కార్యదర్శి జిల్లా కన్వీనర్ షేక్ బాబూలాల్ మండల అధ్యక్షులు వీరభద్రుడు కన్వీనర్ కుమార్ రెడ్డి సీనియర్ నాయకులుగొడిగనూరు యంపి టిసి పత్తినారాయణ సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, గొట్లూరు ఉపసర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి, శివారెడ్డి, పెద్దరాముడు, జగదీశ్వర్ రెడ్డి రామగురువు రెడ్డి లక్ష్మి రెడ్డి తబ్బిబ్ పవన్ కుమార్ గౌడ్ (బాబు) ఈదులమల్లారెడ్డి, ఈదుల జగన్మోహన్రెడ్డి, స్వామిరెడ్డి, దస్తగిరి రెడ్డి, జ్యోతిశ్వర రెడ్డి ఈదుల బ్రహ్మానంద రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రమణారెడ్డి, బాబుల్ రెడ్డి, మండల పరిపాలనాధికారి ధరణి కుమారి, డి ఈ రమేష్ బాబు, పశు వైద్యాధికారి దీప,ఏఈలు జగ్గయ్య షాజహాన్,కొండారెడ్డి, షఫీ ఉల్లా, ఏపీవో నిర్మల, అంగన్వాడి సూపర్వైజర్ సుశీల,వివిధశాఖఅధికారులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గంగుల నాని

# వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి



దిబ్బలను తొలగిస్తున్న పంచాయతి అధికారులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మేజర్ పంచాయతీ గోనెగండ్లలో ఈ ఏడాది వందశాతం ఇంటిపన్నులు,కొళాయిపన్నులు, దుఖానాల పన్నులు వసూళ్లు చేయాలని పంచాయతి సిబ్బందిని గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, ఈవోఆర్డి నాగేష్ ఈవో సతీష్ ఆదేశించారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023–24కు సంబందించిన పన్నులు వందశాతం వసూళ్లు చేయాలని గతంలో పెండింగ్లో ఉన్న పన్నులు కూడా ఈ ఏడాది వసూళ్లు చేసి పంచాయతీ ఆదాయాన్ని పెంచి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. గ్రామంలో ప్రతి మంగళవారం, శని, గురువారాల్లో పారిశుద్ధ్యకార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. గోనగండ్ల నుంచి పెద్దమరివీడు కు వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డుకు అడ్డంగా దిబ్బలు, ముళ్ల కంపచెట్లు ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో శుక్రవారం జేసీబీతో వాటిని అదికారులు దగ్గర ఉండి తొలగించారు. గ్రామంలో తాగునీటి సమస్య తీర్చేందుకుగాను గ్రామంలో నాలుగు ఓహెస్ఆర్ ట్యాంక్ల నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరిఇన్స్పెక్టర్ మలాంగ్బాషా, సుబాను, అనిల్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆటల పోటీలు



ఆటల పోటిల్లో పాల్గొన్న విద్యార్థులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని మల్లెవేముల బస్టాండు సమీపంలో గల శాఖా గ్రంధాలయంలో వారోత్సవాలు గ్రంధాలయ అధికారి రామచంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా శుక్రవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక ప్రధాన పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులకు స్కిప్పింగ్,కబడ్డి పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందజేస్తామని గ్రంధాలయ అధికారి తెలిపారు.కార్యక్రమంలో సిబ్బంది లాలయ్య, విద్యార్థుల పాల్గొన్నారు.

## బనగానపల్లెలో బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని బూత్ నెం. 83, 96 కరెంటు ఆఫీసు ఏరియా మరియు సబ్రిజిష్టర్ ఆఫీసు ఏరియాల్లో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మైనార్టీ అద్యక్షులు రాయలసీమ సలాం ఆధ్వర్యంలో శుక్రవారంనాడు బాబు షూరిటి – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటికి తిరిగి తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేసి ప్రతి ఒక్కరూ టీడీపీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, జాకీర్ హుసేన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# సాయిబాబ ఆలయంలో రజతోత్సవ వేడుకలు



బాబా వారి( ఫైల్ ఫోటో)

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణ సమీపంలోని ఎస్.ఆర్.బి.సి శ్రీసాయిబాబ మందిరం నిర్మించి 25 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా రజతోత్సవ వేడుకలు ఈ నెల 19వ తేదీన నిర్వహించడానికి కమిటి నిర్ణయం తీసుకుందని అద్యక్షులు శ్రీరామ వెంకటసుబ్రమణ్యం తెలిపారు. ఉదయం 6గంటలకు బాబా వారికి పాలాభిషేకంతో మొదలుకొని వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారని ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలిపారు.

# 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం

**– టీడీపీ, జనసేన ఇంఛార్జీలు**



కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

**ఆదోని రూరల్, మేజర్న్యూస్ :** 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని టీడీపీ ఇం చార్జీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, జనసేన ఇంచార్జ్ మల్లప్పలు పేర్కొన్నారు. శుక్రవారం ఆరే కల్లు గ్రామంలో బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారం టీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, టీడీపీ అధికారంలోకి వస్తే అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రజలకు గురించి వివరించారు. టీడీపీనాయకులు రామస్వామి, రంగన్న, ఆరేకల్లు రామకృష్ణ, దొడ్డనగేరి శివప్ప,రమేష్యాదవ్, జనసేననాయకులు రేణువర్మ, పులిరాజు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికలలో టిడిపి.. జనసేన ప్రభంజనాన్ని ఎవరూ అడ్డుకోలేరు..

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** 2024 ఎన్నికలలో రాష్ట్రంలోఆనాడుఎన్టీఆర్సృష్టించిన ప్రభంజనాన్ని మరోమారు ప్రజలు చూడబోతున్నారని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు స్పష్టం చేశారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రముఖ సీనియర్ న్యాయవాది పత్తి సుబ్బరామిరెడ్డి స్వగృహంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1982లో టిడిపి సృష్టించిన ప్రభంజనం రేపు జరగబోయే ఎన్నికలలోతెలుగుదేశం జనసేనపార్టీ పొత్తుతో మరోమారు పునరావృతం కావడం తద్యమని పేర్కొన్నారు. రాయలసీమ వ్యాప్తంగా అనంతపురం, చిత్తూరు,కర్నూలు, నంద్యాల జిల్లాలలో తమ పర్యటనలలో ఈరోజు ఎక్కడ చూసినా జనసేన పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తున్నదని జనసేన పార్టీలో భారీ చేరికలే ఇందుకు నిదర్శనమని ఆమంచి తెలిపారు. నేటి వైసిపి పాలనలో అప్పులలో కోరుకొని పోయిన రాష్ట్రానికి విముక్తి కల్పించి ఆంధ్ర రాష్ట్రాన్ని బతికించుకునేందుకు జనసేన నేత పవన్ కళ్యాణ్ వ్యూహాత్మక శక్తితో ముందుకు వెళుతున్నారని పేర్కొన్నారు. ఈరోజు జనసేన టిడిపి పొత్తు కోసం పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం హర్షించదగిన విషయమని ఆయన కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు 151 సీట్లు కట్టబెట్టి గెలిపిస్తే ఒంటెద్దు పోకడలతో ఈరోజు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడని చూసి ప్రజలు ఆయనకు ఒక్కసారి అవకాశం ఇచ్చారని కానీ ఆయన ఒంటెద్దు పోకడలతో సొంత నిర్ణయాలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు అన్నారు.ఎక్కడో హైవేలలోతప్పఈ రోజు ఏగ్రామీణ ప్రాంతానికి వెళ్లిన రోడ్లు అద్వాన్న పరిస్థితుల్లో ఉన్నాయని, సరైన విద్యా వైద్యం కూడా అందని ద్రాక్ష పండుగా మారిందన్నారు. ఈ రాక్షస పాలనలో ప్రజలు విసుగెత్తిపోయి మార్పు కోరుకుంటున్నారని రానున్న ఎన్నికలలో జనసేన, టిడిపి సునామి సృష్టిస్తుందని జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి మంచి మనసుతో పార్టీ చేరిన వారికి ఎప్పు డూ గుర్తింపు ఉంటుంది అన్నారు. రాయలసీమలో జనసేనకు మంచి పట్టి ఉందని మంచి బలమున్న నాయకులను పార్టీలో చేరేందుకు కృషి చేస్తామన్నారు. జనసేనను బలోపేతం చేయడమే మా కర్తవ్య మన్నారు. కొద్దిచోట్ల జనసేన,టిడిపి కార్యకర్తలు ఘర్షణ పడుతున్నారు. మరి వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారని అడగగా కొందరు చీడపురుగులు అక్కడక్కడ ఉన్నారని వారిని సహించేది లేదని పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని అన్నారు.మాజీ మంత్రి భూమా అఖిలప్రియ భర్త, టిడిపి నేత మద్దూరి భార్గవరామ్, ప్రముఖ న్యాయవాది సుబ్బరామిరెడ్డి జనసేన నేతలు లక్ష్మీనారాయణ, రామ్మోహన్, రమణ,కృష్ణమూర్తి, జనసేన లీగల్ అడ్వైజర్ గంగుల నాగమణి, దొర్నిపాడు మండలం టిడిపి నాయకులు సిద్దిసత్యం, జనసైనికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు

# టీడీపీతోనే అన్ని వర్గాలు అభివృద్ధి..మాజీ ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** టీడీపీ హయాంలోనే అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక 11వ వార్డులో బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం రచ్చబండలో బీవీ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు గురించి వివరించారు. పట్టణంలో ఎక్కడ చూసినా టీడీపీ చేసిన అభివృద్దే కనబడుతుందని తెలిపారు. సీఎం జగన్ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అన్ని వర్గాల వారికి మోసం చేశారని విమర్శించారు. ప్రజలకు ఒక చేతితో డబ్బులు ఇవ్వడం మరో చేతితో లాక్కుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు 8సార్లు పెంచారని, బస్సు చార్జీలతోపాటు నిత్యవసర ధరలు కూడా పెంచారన్నారు. తప్పుడు కేసులతో మాజీ సీఎం చంద్రబాబు నాయుడుని 52 రోజులపాటు జైలు పెడితే ఒక పైసా కూడా అవినీతి నిరూపించలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణంతోపాటు, 3 గ్యాస్ సిలిండర్లను కూడా అందిస్తామన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు, రైతులకు గిట్టుబాటు ధరలు కూడా కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు ఇంచార్జి జహంగీర్ బాషా, నాయకులు తురేగల్ నజీర్ అహమ్మద్, ఖాదర్, ఫరీద్, బషీర్, సలీమ్, ఖాలందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

# చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ ..

నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున



**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ అని నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున అన్నారు. డోన్ టిడిపి ఇన్చార్జి ధర్మారం సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ టిడిపి అధ్యక్షుడు సీఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని 15,16వార్డులలో బాబుషూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని తెదేపా శ్రేణులు నిర్వహించాయి.ఈ సందర్భంగా ప్రజావైద్యశాల మల్లికార్జున మాట్లాడుతూ తెదేపా ప్రకటించిన మినీ మేనిఫెస్టో ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళ ఒక ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని అన్నారు. మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ బోయ వీరాంజనేయులు ,పెద్ద కాంత్ ,చిన్న కాంతు, షాషా,శివాజీ, కాజా, నబి, శేక్ష, టిడిపి మహిళా నాయకురాలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు లేని ఓటర్ల జాబితాను తయారు చేయండి

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** తప్పులు లేని ఓటర్లు జాబితాను వెంటనే తయారు చేయాలని ఎలక్ట్రోరోల్ (ఇఆర్ఓ) మరియు జిల్లా హంద్రీనీవా సుజల స్రవంతి డిప్యూటీ కలెక్టర్ రమా బిఎల్వోలకు సూచించారు. శుక్రవారం పెద్దకడుబూరు మండలంలోని హనుమాపురం, గంగులపాడు, దొడ్డిమేకల, చిన్నకడుబూరు,రంగాపురం,తారాపురం, నౌలకల్,ముచ్చిగేరి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి బిఎల్వోల (బిఎల్ఓ) సమావేశంలో అమె మాట్లాడుతూ తప్పులేని ఓటర్లు జాబితాలను తయారు చేయించాలని అలాగే ఓటర్ల జాబితాలో ఇంకా నమోదు చేసుకోలేని వారికి కూడ క్రొత్త ఓటు హక్కు కల్పించాలని అమెచెప్పారు. అదేవిధంగా అయా గ్రామాలలో మృతి చెందిన. తమ స్వంత గ్రామం నుండి ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన. పెళ్ళి అయిన వారని కూడా ఓటురు జాబితాలో నుంచి తొలగించాలని. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు సవరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె. బిఎల్వోలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. సమావేశంలో మండల తాహశీల్దారు వీరేంద్ర గౌడు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్. మహేష్. సూపర్ వైజర్ల బిఎల్వోలు. తదితరులు పాల్గొన్నారు.



సమావేశం నిర్వహించిన దృశ్యం

# 21న వైసీపీ సోషల్ మీడియా సమావేశం



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ఈ నెల 21న వైసీపీ సోషల్ మీడియా సమావేశం నిర్వహిస్తున్నట్లు వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బి.వై.రామయ్య తెలిపారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో సమావేశానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.వై.రామయ్య మాట్లాడుతూ సమావేశానికి రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి సజ్జలభార్గవ్ హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని వైసీపీ సోషల్ మీడియా సభ్యులంతా తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ ఇంద్రసేనరెడ్డి, కో-కన్వీనర్లు గిరిప్రసాద్, మధుశేఖర్, అవిన్, కార్పొరేటర్ లక్ష్మీకాంతరెడ్డి, నాయకులు కటారి సురే, బ్రహ్మానందరెడ్డి, వెంకటసాయిక్రిష్ణ పాల్గొన్నారు.

# క్రీడాకారునికి రూ.10వేల ఆర్థికసాయం



క్రీడాకారునికి ఆర్థిక సహాయం అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** ఆస్పరిలోని కస్తూర్బా పాఠశాలలో ఇంటర్ ఫస్ట్ ఈయర్ చదువుతున్న పల్లవి జాతీయ యోగాకు ఎంపిక కావడంతో నిరుపేద క్రీడాకారుణికి వైసీపీ జిల్లా కోశాధికారి మధుసూదన్‌రెడ్డి శుక్రవారం రూ.10వేల చెక్కును అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ షారోన్ స్మైలీ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటి రాజేశ్వరి, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# జగనన్నను మరోసారి సీఎంను చేసుకుందాం

### – గ్రామాల్లో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం



బుక్‌లెట్‌ను అందజేస్తున్న వైసీపీ నాయకులు

**కౌతాళం, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో మరోసారి జగనన్నను సీఎంను చేసుకుందామని, రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ పాల్‌దినకర్, వైస్ ఎంపీపీ రామలింగయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలకేంద్రమైన కౌతాళంలో శుక్రవారం మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి ఆధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగన్' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వలంటీర్లు, గృహసారథుల ద్వారా ఎంపీటీసలు, వార్డుమెంబర్లు నాలుగు గ్రూపులుగా విభజించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టనన్ని అభివృద్ధి పథకాలను ప్రజలకు నేరుగా అందించి ప్రజల మనస్సులో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. తండ్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల పక్షాన నిలబడి ప్రజల సంక్షేమ పథకాలను కులమతబేధం లేకుండా పార్టీలకు అతీతంగా అందించాడన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నకు ఓటు వేసి గెలిపించుకుందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ-2 రాజమహ్మద్, ఎంపీటీసీ-3 అనిత, మాజీ ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు చౌదరిబసవ, అవతారం, ఉమాపతి, స్కూల్‌కమిటీ చైర్మన్ వడ్డే రామన్న, సమ్మద్‌బాషా, వార్డుమెంబర్ రామకృష్ణ, ఇతర మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రతి గడపలో సంక్షేమ పరవళ్లు

### – ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డు జ్ఞానాపురం నందు 177వరోజు శుక్రవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వార్డు కౌన్సిలర్ ఎద్దు మనోరంజని, వార్డు ఇంచార్జి ఎద్దు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి పాల్గొని లబ్దిదారులతో ఆప్యాయంగా పలకరిస్తూ అక్కడ వున్న సమస్యలను తెలుసుకుంటూ వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు. జగనన్న ప్రభుత్వంలో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాతో పాటు సంక్షేమ పథకాలు కూడా సంతృప్తిగా వస్తున్నాయని ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ ఫలాలు ప్రజలకు ఏ రీతిలో అందుతున్నాయి, ఎంతమంది తీసుకుంటున్నారు, పథకాల ద్వారా ఎంతమంది లబ్ది పొందుతున్నారు అన్న విషయాలపై ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతుందని అదే విధంగా ప్రజలకు కావలసిన ధృవీకరణ పత్రాలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే వెనువెంటనే పరిష్కరించేందుకు నేను కృషి చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కలాం బాష, సచివాలయ కన్వీనర్ దాల్‌మిల్ అమీర్, వైసీపీ నాయకులు దేవనగర్ బాష, భాస్కర్ రెడ్డి, అనిల్ అమృతరాజ్, రామచంద్రుడు, కారు రవికుమార్, పెరుమాళ్ల వర ప్రసాదరావు, వార్డు వైసీపీ నాయకులు ఎద్దుల ప్రవీణ్, ప్రసన్న, జీవన్, సంజీవ, పాల్, మరియు సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్న గ్రంథాలయ అధికారి

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ప్రకృతి అందాలు అనే అంశంపై చిత్రలేఖన పోటీలను నిర్వహించామని గ్రంథాలయ అధికారి విశ్వనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ పోటీల్లో నోబుల్ స్కూలు, విజేత, నారాయణ, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు జైపాల్ పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు 20వ తేదిన బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు.

# కర్నూలు ట్రిపుల్‌ఐటీకి మౌలిక సదుపాయాలు

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో జగన్నాథగట్టుపై ఉన్న ట్రిపుల్ ఐటీ డిఎం (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్&మ్యానుఫ్యాక్చరింగ్)కు అవసరమైన మౌలిక సదుపాయాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూ.3.72 కోట్ల ఖర్చుతో ప్రధాన రహదారి నుండి ట్రిపుల్‌ఐటీ డిఎం సంస్థ వరకు నిర్మిస్తున్న రహదారిని డిసెంబర్ డిసెంబర్ నెల 15తేదీ లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే రూ.22 కోట్ల వ్యయంతో త్రాగు నీటికి సంబంధించి శాశ్వతమైన నీటి సరఫరా ఏర్పాటు చేయడం జరుగుతోందని, అప్పటి వరకు తాత్కాలికంగా పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో బోర్ వెల్స్ తవ్విస్తున్నామన్నారు. సంస్థ భవన సముదాయం మీదుగా వెళ్లే హై టెన్షన్ విద్యుత్ లైన్లు మార్చేందుకు రూ.17 కోట్ల పనులకు రెండు మూడు రోజుల్లో ఆర్థిక శాఖ నుండి అనుమతులు వచ్చిన తరువాత విద్యుత్ శాఖ ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. సంస్థ ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించి రూ.12.4 కోట్లకు టెండర్లు ఆర్ అండ్ బీ శాఖ ద్వారా పిలవడం జరిగిందని, ఇవి త్వరలో ఫైనల్ అవుతాయని, ఆ వెంటనే పనులు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అప్రోచ్ రోడ్డు వెంట వీధి లైట్ల ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. సమీక్ష సమావేశంలో ట్రిపుల్ ఐటీ డి.ఎం డైరెక్టర్ సోమయాజులు, విజయానంద్ (కన్సల్టెంట్ , ఐ.టి.డి.ఎం),ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, విద్యుత్ శాఖ ఎస్ bh ఈ రామకృష్ణ, పంచాయతీ రాజ్ డి ఈ శ్రీనివాసులు , తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

(మొదటిపేజీ తరువాయి)

వర్కింగ్ అధ్యక్షురాలు విమల, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని తదితరులు పాల్గొనగా మహిళలు భారీగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో వనజ మాట్లాడుతూ మణిపూర్ ఘన చాలా సిగ్గుచేటన్నారు 76 సంవత్సరాలు స్వతంత్ర్య భారతదేశంలో అర్ధనగ్నంగా మహిళలను ఊరేగించడం దురదృష్టకరమని, మోడీ ఈ విషయాన్ని ఖండించకపోవడం అత్యంత దారుణమన్నారు మహిఆళల పట్ల మోడీకున్న గౌరవం ఏమిటో అర్ధమవుతుందన్నారు. మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాగు గీతా ముఖర్జీప పార్లమెంట్‌లో మహిళా బిల్లును ఆనాడే ప్రవేశపెట్టాని చూస్తే బీజేపీ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. మహిళా బిల్లు 2024 కూడా ఉపయోగపడే అవకాశం లేదన్నారు. ప్రపంచంలో దాదాపు 28 దేశాల్లో మహిళలు అత్యంత సమర్ధవంతంగా పాలన సాగిస్తున్నారన్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో కూడా మహిళలు పురుషుల కంటే సమర్ధవంతంగా పనిచేస్తున్నట్లు ఆమె తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత లక్ష్యంగా పనిచేయాలని ఆమె కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నిర్వీర్యం చేస్తున్నదని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయాలని చూడడం అత్యంత దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.25లక్షల కోట్లను కార్పొరేట్ రుణాలను రద్దు చేయడం దుర్మార్గం అన్నారు. మోడీ, అమిత్‌షాలు ఆదాని, అంబానీలకు దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అప్పచెబుతున్నారని విమర్శించారు. మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర సహ కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు ఒకవైపు యువత మరోవైపు మహిళలపై ఆధారపడి ఉందన్నారు. సతిసహగమన దురాచారాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి నాడు రాజా రామ్మోహన్‌రాయ్, వీరేశలింగం లాంటి సంఘ సంస్కర్తలకు అండగా మహిళలు నిలిచారన్నారు. ప్రధాని మోడీ పార్లమెంటులో మహిళా చట్టం చేసి మహిళల ఓట్లు కొల్లగొట్టడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. 9 సంవత్సరాల కాలంలో బీజేపీ ప్రభుత్వం రూ.115లక్షల కోట్ల అప్పులు చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. డాలర్ విలువ రూ.86లకు ఎందుకు పడిపోయిందో మోడీ సమాధానం చెప్పాలన్నారు. ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీకి పరాజయం తప్పదని సర్వేలు చెబుతున్నాయన్నారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై బలహీన వర్గాలపై దాడులు, అత్యాచారాలు, మానభంగాలు జరుగుతుంటే పాలకులు ప్రశ్నించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి 18 జిల్లాల్లో 440 మండలాల్లో కరువు విలయతాండవం చేస్తుంటే ఏమాత్రం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. కరువు నివారణ చర్యలు చేపట్టడంలో జగన్ విఫలమయ్యారన్నారు. ముఖ్యమంత్రి దశల వారీగా మద్యపానం నిషేధం చేస్తామని చెప్పి నేడు విపరీతంగా బెల్టు షాపులు ఏర్పాటు చేశారని ఆరోపించారు. మహిళలు సంపూర్ణ మద్యపానం నిషేధం దిశగా పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, కర్నూలు, నంద్యాల జిల్లా కార్యదర్శులు గిడ్డయ్య, రంగనాయుడు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు, మహిళా సమాఖ్య నాయకులు విమల, బషీరున్నీసా, సుగుణమ్మ, రాణి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సహ కార్యదర్శి నాగేశ్వరరావు



మహాప్రదర్శనకు భారీగా హాజరైన మహిళలు

# రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు భూ హక్కు కల్పించింది

## – జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** భూమి లేని నిరుపేదలకు భూ హక్కు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం భూ పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అన్నారు. శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడు నుంచి భూములు లేని నిరుపేదలకు భూమి పంపిణీ.. భూములపై సర్వ హక్కులు కల్పిస్తూ భూమి లేని దళిత, బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు ఇప్పటికే అసైన్డ్, గ్రామ సర్వీస్ ఇనామ్, ఎస్సీ కార్పొరేషన్ భూములు పొందిన వారికి వాటిపై సర్వహక్కులు కల్పిస్తూ భూ యాజమాన్య హక్కు పత్రాల పంపిణీలో భాగంగా రాష్ట్రవ్యాప్తగా ఉన్న 20,24,709మందికి లబ్ధి చేకూరుస్తూ 35,44,866 ఎకరాల భూములను శుక్రవారం సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జేసీ నారపురెడ్డి మౌర్య, నగర మేయర్ బి.వై.రామయ్య, కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్, డీఆర్‌వో మధుసూధన్‌రావు, కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్ వీక్షించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు చేయూత అందించాలనే ధృఢ సంకల్పంతో భూములు లేని పేదలకు



పట్టాలు అందజేస్తున్న దృశ్యం

డీ పట్టాల ద్వారా వారికి భూములు అందజేయేడం జరిగిందన్నారు. నగర మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల భూమి లేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వడం వల్ల వారికి ఎంతో ఆసరగా ఉంటుందన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ నిరుపేదలకు భూములు పంపిణీ చేయడంతో వారి కళ్లలో ఆనందం నిండిందన్నారు. సీఎంకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనంతరం జేసీ, నగర మేయర్, ఎమ్మెల్యే లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసకుమార్, కల్లూరు తహసీల్దార్ రమేష్‌బాబు, కోడుమూరు తహసీల్దార్ జయన్న పాల్గొన్నారు.

# 19 మంది బిఎల్‌ఓలకు షోకాజు నోటీసులు

## – డిశంబర్ 9వతేది నాటికి పూర్తిస్థాయి ఓటర్ల జాబిత

## – బండి ఆత్మకూరు తహశీల్దార్ రవికుమార్



మాట్లాడుతున్న రవికుమార్

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఎల్‌ఓల సమావేశానికి గైర్హాజరైన సిబ్బందికి షోకాజు నోటీసులు అందజేసినట్లు బ ండి ఆత్మకూరు తహశీల్దార్ రవికుమార్ తెలిపారు. నియోజకవర్గ ఎలక్షన్ ఆఫీసర్ గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిబ్బంది గైర్హాజరు అవ్వడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసినట్లు, సమావేశానికి రాని 19మంది బీఎల్‌ఓలకు షోకాజు నోటీసులు జారి చేయమన్నట్లు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం 19 మంది సిబ్బందికి షోకాజు నోటీసులు ఇచ్చామని తెలిపారు. అలాగే గ్రామాలలో డిశంబర్ 9వతేది వరకు ఖచ్చితమైన ఓటరు జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. చనిపోయిన వారి బంధువులు నేరుగా వస్తే ఫారం–7 క్రింద తొలగించాలని లేకపోతే ఫారం–బి క్రింద సంబంధిత కుటుంబ సభ్యులకు రిజిష్టర్ పోస్టు ద్వారా సమాచారం అందించి అభ్యంతరాలు వుంటే పరిశీలించి లేకపోతే తొలగించాలని సూచించారు. ఒక గ్రామం నుండి మరొక ప్రదేశానికి మైగ్రేషన్ అయిన అటువంటి ఓటర్ల జాబితాను ఫారం–8 ద్వారా మరియు ఫారం–ఎ రిజిష్టర్ పోస్టుల ద్వారా సమాచారం ఇచ్చి సవరణలు చేసి ఓటరు జాబితాను సిద్ధం చేయాలని సూచనలు ఇచ్చారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు డిశంబర్ 9వతేది లోపల ఓటరు జాబితాల అభ్యంతరాలు, సవరణలు పూర్తిగా చేపట్టాలని నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న బీఎల్‌ఓలపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు.

# అభాగ్యులకు ఆపన్న హస్తం

## ★ ఎమ్మార్పీఎస్ నాయకుల ఔదార్యం



నిత్యావసర సరకులను అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** సర్కస్ కార్యాక్రమాలను నిర్వహిస్తు జీవనం సాగిస్తున్న కుటుంభాలకు, గ్రామంలో రాత్రి వేళలో వీధిలను తిరిగి కాపలా కాస్తున్న గూర్ఖ కుటుంభాలకు ఎమ్మార్పీఎస్ నాయకులు గురవారం ఆపన్న హస్తం అందించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈ సారీ సక్రమంగా పంటలు పండక కరువు కోరల్లో చిక్కుకున్న తరుణంలో మానవత దృక్పదంతో ఎమ్మార్పీఎస్ నాయకులు ఔదార్యం చాటుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్ పలువురి మాదిగ కుటుంభాల నుండి బియ్యంను సేకరించి అభాగ్యుల కుటుంభాలకు అందజేశారు. 13 కుటుంభాలకు ఒక క్వింటాల్ బియ్యం, 20 కేజిల కూరగాయాలు, కందిపప్పు, నూనెతో పాటు నిత్యావసర సరకులను అందజేశారు. కష్ట కాలంలో మంచిగణంతో మాకు నిత్యావసర సరకులను అందించిన వారికి అభాగ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో నాయకులు వరాల సోమశేఖర్, వీరేశ్, రుతి, పాల్గొన్నారు.

# దేవాలయాలకు విరాళం

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో ఉన్న పీర్లచావిడి, శ్రీతాయమ్మవ్వ దేవాలయాలకు ఎమ్మెల్యే బాలనాగరెడ్డి లక్షల రూపాయలు విరాళం అందజేశారు. కోసిగిలోని పెద్దమసీదు దగ్గర పీర్ల చావిడి నిర్మాణానికి 50వేల రూపాయలు మసీదు పెద్దలకు అందజేశారు. అలాగే ఆర్టిసి బస్టాండు వెనుక వెలసిన శ్రీతాయమ్మ దేవత దేవాలయ నిర్మాణానికి 50వేల రూపాయలు వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు మురళీరెడ్డి చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లవకుశ ఈరన్న, సహకార బ్యాంకు అధ్యక్షులు నరసింహులు, మాజీ సహకార సంఘం అధ్యక్షులు మాంతేష్‌స్వామి, కో–ఆప్షన్ మెంబర్ షవకత్‌అలి, కొరివి నాగరాజు, కాంట్రాక్టర్ నాగరాజు, అంజి, వీరేష్ పాల్గొన్నారు.



ఆర్థికసహాయం అందజేస్తున్న మురళీరెడ్డి

### జి.పుల్లారెడ్డి దంత కళాశాలలో అందుబాటులోకి

# సెడేషన్ పరికరం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జి.పుల్లారెడ్డి దంత కళాశాలలో ఆధునాతన పీడియాట్రిక్ ఎన్20–02 సెడేషన్ యూనిట్ పీడ్రియాటిక్ దంత విభాగంలో ప్రారంభించారు. ఇందులో పిల్లలు ఆహ్లాదంగా వారి దంత చికిత్సను చేయించుకునేందుకు వీలు ఉంటుంది. దంత చికిత్స భయం, ఆందోళన పిల్లలకు బాగా ఉపయోగపడుతుంది. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది.



చికిత్స చేసే విధానాన్ని తెలుపుతున్న దృశ్యం

# రైతుల వివరాలు ఆర్బీకేలో ఇవ్వాలి



వ్యవసాయాధికారి సురేష్ బాబు

**దేవనకొండ మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు తమ పంట పొలాలలకు సంబంధించిన వివరాలను ఆయా గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలలో ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 74 వేల ఎకరాలలో 21 వేల రైతులకు పంట నమోదు చేయడం జరిగిందని కావున ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించడంతో రైతులు తమ పంట పొలాలకు సంబంధించిన పాస్ బుక్,ఆధార్ కు లింక్ చేయబడిన బ్యాంకు ఖాతా వివరాలను తప్పకుండా మీ గ్రామాలలోని రైతు భరోసా కేంద్రలలో తమ సిబ్బందికి అందచేయాలని సూచించారు.

# ఓటరుగా తప్పక నమోదు చేసుకోవాలి

## – కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** 18ఏళ్లు నిండిన యువతీ, యువకులు తప్పక ఓటరు నమోదు చేసుకోవాలని కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం జి.పుల్లయ్య, రవీంద్ర ఇంజనీరింగ్ కళాశాలోల్ల విద్యార్థులతో ఓటర్ హెల్ప్‌యాప్‌లో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యుల చేత కూడా విద్యార్థులు ఓటరుగా నమోదు చేయించాలన్నారు. ఓటర్ల వివరాలో ఏవైనా తప్పులు ఉన్నట్లు అయితే కూడా సరిదిద్దుకోవచ్చన్నారు. తహసీల్దార్ శివరాముడు, ఎన్నికల ఉప తహసీల్దార్ ప్రవీణ్, పసుపల, బి.తాండ్రపాడు, గార్గేయపురం గ్రామాల బీఎల్‌ఓలు, వీఆర్వోలు పాల్గొన్నారు.



ఓటరుగా నమోదు చేయిస్తున్న ఆర్డీవో హరిప్రసాద్

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



యువనేతకు వినతిపత్రం సమర్పిస్తున్న రైతులు

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైసీపీ యువనేత ప్రదీప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సూగూరు గ్రామంలో వైసీపీ మండల అధ్యక్షుడు భీమ్‌రెడ్డి, ఇంచార్జీ విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్‌లేట్‌ను చదివి వినిపిస్తూ, ముందుకు సాగారు. గడపగడపకు తిరుగుతున్న సమయంలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు.

**విద్యుత్ సమస్యను పరిష్కరించాలి :** సూగూరు గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న ప్రదీప్‌రెడ్డికి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామ రైతులు వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన యువనేత విద్యుత్ సమస్యను పరిష్కరించాలంటూ విద్యుత్ ఎఈ గోవిందును ఆదేశించారు. ఈ సమస్యను తప్పక పరిష్కరిస్తామని ఎఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎస్.ఐ వేణుగోపాల్‌రాజ్, ఏపిఓ తిమ్మారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేదస్వరూప, వైసీపీ నాయకులు యజేంద్రరెడ్డి, రఘురామిరెడ్డి, లక్ష్మయ్య, ఉప సర్పంచు గోపినాథ్, దేవదాసు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల ఆశీర్వాదంతో

# టిడిపి గెలుపు ఖాయం : మాజీ ఎమ్మెల్యే బుడ్డా

## – బెదిరింపులతో చేరికలను ఆపలేరు
## – టిడిపి, జనసేన సమిష్టి కృషితో జగన్‌ను ఇంటికి పంపుతాం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలకు నాంది పలికి, వాటిని ప్రజలకు అందజేస్తు అభివృద్ధి అంటే ఏమిటో చూపించింది తెలుగుదేశం ప్రభుత్వమేనని, ప్రజల ఆశీర్వాదంతో టిడిపి గెలుపు ఖాయమని శ్రీశైలం నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం టిడిపి పార్టీ కార్యాలయంలో జనసేన, టిడిపి నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బుడ్డా మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన నాయకులను, కార్యకర్తలకు మోసం చేస్తు ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేసే ఘనత వైసిపిదేనని విమర్శించారు. జనసేన, టిడిపి కలిసి వైసిపి ప్రభుత్వ రాక్షస పాలనను అంతమొందించి , ముఖ్యమంత్రి జగన్‌ను ఇంటికి పంపించడం ఖాయమని అన్నారు. వైసిపి పానలతో ప్రజలు విసుగు చెందారని, సంక్షేమాభివృద్ధి అంటూనే రాష్ట్ర ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నారని అన్నారు. ఓటమి భయంతోనే పార్టీ కోసం పనిచేయకపోయినా, పార్టీలో చేరకపోయినా ఉద్యోగాలు తీసేస్తాం, పథకాలను , పించన్‌లు రాకుండా చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఇప్పటికే వైసిపికి ఓటమి మొదలైందని, టిడిపిలోకి స్వచ్ఛందంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు వచ్చి చేరుతున్నారని అన్నారు. వైసిపి నుంచి టిడిపిలో చేరికలను ఎవ్వరూ ఆపలేరని, ప్రజలు చైతన్యవంతులై రాక్షస పానలకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జనసేనతో కలిసి జగన్ చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరిస్తు రాష్ట్ర షభవిషత్ బాగుండాలంటే చంద్రబాబు తోనే సాధ్యమని, టిడిపి చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఒక్కచాన్స్‌తో అధికారంలోకి వచ్చిన జగన్‌ను ఓడించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న మాజి ఎమ్మెల్యే బుడ్డా

సూర్య

శనివారం 18 నవంబరు 2023

# ఉపాధి హామీలో 100శాతం లక్ష్యాన్ని సాధించాలి

**– కులగణనను సమర్థవంతంగా చేపట్టాలి – జిల్లా కలెక్టర్ జి.సృజన**



**సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన**

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఉపాధి హామీ పథకం అలులో లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నారని, సోమవారం నాటికి వంద శాతం లక్ష్యాన్ని సాధించకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర జి.సృజన ఎంపీడీవోలను హెచ్చరించారు. శుక్రవారం జిల్లా పరిషత్‌సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఈవోపీఆర్‌డీలు, హౌసింగ్, పంచాయతీ రాజ్‌శాఖల ఇంజనీర్లు, హౌసింగ్ కాంట్రాక్టర్లతో ఉపాధిహామీ, హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, ఆడుదాం ఆంధ్ర తదితర అభివృద్ధి అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వలసలసను పూర్తిగా ఆపలేకపోవచ్చు కానీ కొంతమందికైనా పని కల్పించాలి కదా అని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వలసలు వెళ్తున్న మంత్రాలయం, కోసిగి, కౌతాళం మండలాల్లో 60శాతం మాత్రమే పనులు కల్పించడం ఏమిటని కలెక్టర్ ఎంపీడీవోల ను నిలదీశారు. 150పనిదినాలకు అనుమతి ఇచ్చే అవకాశం ఉన్నందు న అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఆడు దాం ఆంధ్ర కార్యక్రమం ప్రతి సచివాలయంలో పరిధిలో ఖచ్చితంగా జరగాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో పటిష్టమైన ఆర్గనైజింగ్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్‌ఈ సుబ్రమణ్యం, జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి, ఇన్‌చార్జి హౌసింగ్‌పీడీ సిద్ధలింగమూర్తి, ఆర్‌డబ్ల్యు ఎస్ ఎస్‌ఈ నాగేశ్వరరావు, ఎల్‌డీఎం రామచంద్రావు, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాను సరిచేయాలి..టీజీ భరత్

**– గతంలో ఓట్లు వేసిన వైశ్యులవి 18నుంచి 20శాతం తొలగింపు**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కర్నూలు నియోజకవరగలో ఓటర్ల జాబితా తప్పుల తడకగానే ఉందని కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం మౌర్య ఇన్‌లో ఓటర్ల జాబితా తప్పుల తడకపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోనిఓటరు జాబితాలో చాలా తప్పులు ఉన్నాయన్నారు. బీఎల్ఓలు ఇంటింటికి తిరిగి ఓటరు జాబితా సవరణ చేసినప్పటికీ ఎలాంటి మార్పులు కనిపించడం లేదన్నారు. కొత్తగా విడుదల చేసిన ఓటరు జాబితాను తమ బూత్ ఏజెంట్లు ఇంటింటికి తిరిగి పరిశీలించారన్నారు. ఒకే ఇంటిపై పదిక పైగా ఓట్లు ఉన్నవి 12వేలకు పైగానే ఉన్నట్లు తేలిందన్నారు. చనిపోయిన వారి ఓట్లు, డూప్లికేట్ ఓట్లు, షిఫ్ట్ అయిన ఓట్లు వేలాది ఉన్నాయన్నారు. ఇక గత ఎన్నికల్లో ఓటు వేసిన వైశ్యుల్లో 20శాతం ఓట్లు తొలగించబడ్డాయన్నారు. దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉన్న తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న తమకు ఆందోళనగా ఉందని, ఇక స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేయాలంటే ముందుకు వస్తారా అన్నారు. చివరగా విడుదలయ్యే ఓటరు జాబితాలో సైతం కరెక్టు లేకుండా తప్పుల తడకగా ఉంటే తాము కోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఎన్నికల కమిషనర్ తప్పుల తడక ఓటరు జాబితాను సరిచేస్తుందని తాము ఆశిస్తున్నట్లు టీజీ భరత్ తెలిపారు.



**మాట్లాడుతున్న టీజీ భరత్**

# ఆ కాలనీల్లో అధ్వాన్నంగా రోడ్డు, డ్రైనేజీ

**– అవస్థల్లో ప్రజలు – పట్టించుకోని పంచాయతీ అధికారులు**



**కాలనీలో అధ్వాన్న ఉన్న రోడ్డు**

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని 18వ వార్డు కుమ్మరివీధిలో రోడ్డు, డ్రైనేజీ ఉండడంతో ఎన్నో అవస్థలు ఏదుర్కొంటున్నట్లు ఆ కాలనీ ప్రజలు వాపోయారు. అధికారులు రోడ్డు వేస్తామని చెప్పి ఇంత వరకు పనులు మొదలు పెట్టడం లేదని, కేవలం పనులకు కావాల్సిన మెటిరీయల్స్ మాత్రమే నిల్వ ఉంచి ఇంత వరకైనా పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని కాలనీ ప్రజలు విమర్శించారు. రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని గతంలో ఉన్న రోడ్డును తవ్వడంతో రోడ్డు, డ్రైనేజీ అస్తవ్యస్తం గా తయారైపోయింది. అధ్వా న్నంగా ఉన్న రోడ్డు నడవడానికి కూడ ఇబ్బందికరంగా మారి పోయి పిల్లలు, వృద్దులు ఎన్నో సార్లు పడిపోయి గాయాలైన సంఘటనలు కొకొల్లలు. డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో మురికినీరు చేరి అక్కడే నిల్వ ఉండడంతో దోమలు, ఈగలు పందుల బెడద ఎక్కువైపోయి కాలనీ ప్రజలురోగాల బారిన పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారుల చుట్టు ప్రజలు తిరుగుతున్న ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పంచాయతీ అధికారులు మాత్రం ఇంటిపన్ను, కొళాయి పన్ను వంటి బిల్లులు మాత్రం సకాలంలో కట్టించుకుంటున్నారని, కానీ కాలనీ ప్రజల బాధలు మాత్రం పట్టించుకోవడం లేదని వాపో యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా కాలనీకి రోడ్డు, డ్రైనేజీ సౌకర్యం, మౌళిక సదుపాయాలను కల్పించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.



**అస్తవ్యస్తమైన డ్రైనేజీ**

# పెండింగ్ ఉన్న ఫార్మ్స్ త్వరితగతిన ప్రాసెస్ చేయండి

**– జేసీ నారపురెడ్డి మౌర్య**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** పెండింగ్ ఉన్న ఫార్మ్స్‌ను త్వరితగతిన ప్రాసెస్ చేయడంతోపాటు ప్రాసెస్ వాటిని 7రోజుల్లోపు డిస్పోజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మండల స్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వివిధప్రభుత్వ అంశాలపై జిల్లా స్థాయి అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జేసీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అణములీస్, జంక్ క్యారెక్టర్స్‌ను, ఫోటో సిమిలిర్ ఎంట్రీస్, డేమోగ్రాఫిక్ ఎంట్రీలను పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. సెక్టోరల్ ఆఫీసర్లు వారి రూట్లను చెక్ చేసుకోవాలన్నారు. రీ సర్వేకు సంబంధించి పెండింగ్ ఉన్న స్టోన్ ప్లాంటేషన్‌ను త్వరగా పూర్తి చేయాలన్నారు. డీఆర్‌ఓ మధుసూధన్‌రావు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.




**వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జేసీ**

# జగన్‌కు ఛాన్స్ ఇచ్చి తప్పు చేశారు

**– టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



**మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** ఒక్క ఛాన్స్ అని అడిగినందుకు జగన్‌కు ఓటు వేసి తప్పు చేశారని, ఆ తప్పు మరోసారి చేయకండి అని రాష్ట్ర ప్రజలకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు విన్నవించారు. శుక్రవారం నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌ను ముఖ్యమంత్రి చేసిన పాపానికి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నారు. 2024ఎన్నికల్లో మరోసారి జగన్‌కు ఓటు వేసి తప్పు చేయవద్దన్నారు. టీడీపీ నాయకులపై ఈ ప్రభుత్వంలో దాడులు, కేసులు అధికమయ్యాయన్నారు. ఇలాంటి బెదిరింపులకు తాము ఎప్పుడూ భయపడేది లేదన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు నంద్యాల నాగేంద్రకుమార్, నాగరాజుయాదవ్, మంచాలకట్ట భాస్కర్‌రెడ్డి, షేక్షావలి, సుభాష్‌చంద్రబోస్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల కోసం సబ్ కలెక్టర్ భూముల పరిశీలన

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోని మండలంలో అభివృద్ధి పనులకు ల్యాండ్ అలియానేషన్ కోసం భూములను సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పరిశీలించారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నపెండేకల్లు, ఆంధ్రప్రదేశ్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు చేపడుతున్న అభివృద్ధి పనులకు భూముల కేటాయింపుకు, ల్యాండ్ అలియనేషన్ కోసం సబ్ కలెక్టర్ ప్రభుత్వ భూములను తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో ఉప తహశీల్దార్ ర జినీకాంత్‌రెడ్డి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ జయరామిరెడ్డి, విఆర్‌ఓ తిరుమలరెడ్డి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



**భూములను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్**

# పేదలకు భూ పంపిణీ కింద భూ పట్టాలు పంపిణీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** భూమిలేని పేదలకు భూమిని అందిస్తూ భూములపై సర్వహక్కులు కల్పిస్తూ జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు భూ యాజమాన్య హక్కు పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడు బహిరంగ సభ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20,24,709 మందికి లబ్ధి చేకూరుస్తూ 35,44,866 ఎకరాల భూములకు సర్వ హక్కులు కల్పిస్తూ భూ యాజమాన్య హక్కు పత్రాల పంపిణీ చేసే లాంఛన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ప్రభుత్వ మైనారిటీ సలహాదారుడు హబీబుల్లా, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, డీఆర్వో పుల్లయ్య, రెవెన్య అధికారులు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూములపై సర్వహక్కులు కల్పిస్తూ అర్హులైన నిరుపేదలకు భూ పట్టాల పంపిణీ చేస్తున్నామన్నారు. ఫ్రీహోల్డ్ అసైన్‌మెంట్ భూములకు సంబంధించి డోన్ డివిజన్‌లో 2296 మంది లబ్ధిదారులకు 3843.96 ఎకరాలు, ఆత్మకూరు డివిజన్‌లో 3455మంది లబ్ధిదారులకు 6017.36 ఎకరాలు, నంద్యాల డివిజన్‌లో 703మంది లబ్ధిదారులకు 1098.37 ఎకరాల భూములకు సర్వ హక్కులు కల్పించామన్నారు. భూమిలేని నిరుపేదలకు నంద్యాల డివిజన్‌లో 531మంది లబ్ధిదారులకు 705.43 ఎకరాలు, ఆత్మకూరు డివిజన్‌లో 129 మందికి 154.30, డోన్ డివిజన్‌లో 1716మందికి 2564.14 కొత్త డి పట్టాలను జిల్లాలో ఉన్న 2376మంది లబ్ధిదారులకు 3420.87 ఎకరాలు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ సర్వీస్ ఇనామ్ భూములకు సంబంధించి డోన్ డివిజన్‌లో 5319మంది లబ్ధిదారులకు 9223.956 ఎకరాలు, ఆత్మకూరు డివిజన్‌లో 6527మందికి 11157.69, నంద్యాల డివిజన్‌లో 10800 మందికి 19646.6 ఎకరాలు సర్వీస్ ఇనామ్ తొలగించడం ద్వారా 22646 మంది లబ్ధిదారులకు 40.028.246 ఎకరాలు లబ్ధి జరిగిందన్నారు. ఎస్సీ కమ్యూనిటీ వారికి శ్మశాన వాటికలకు సంబంధించి 10 ఎకరాల 10 సెంట్ల భూమిని కేటాయించామన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు భూ పథకం కింద రెండో దశ రీ సర్వేలో చేపట్టిన 73 గ్రామాల్లో 38,754 మంది రైతులకు ఒక లక్షా 53వేల ఎకరాలు 988 సెంట్ల భూములకు సంబంధించిన భూ హక్కు పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పాపిరెడ్డి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఉన్న భూ సమస్యలకు ప్రభుత్వం చరమ గీతం పాడుతూ భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. భూమిలేని దళిత, బడుగు బలహీన వర్గాలకు ఇప్పటికే అసైన్డ్ గ్రామ సర్వీస్ ఇనామ్, ఎస్సీ కార్పొరేషన్ భూములు పొందిన వారికి వాటిపై సర్వ హక్కులు కల్పించే భూ యాజమాన్య హక్కు పత్రాల పంపిణీకి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. రెవెన్యూ వ్యవస్థలో ఇదొక చారిత్రాత్మక మార్పులకు నాంది అవుతుందన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు అతిథుల చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు.



**భూ హక్కు పత్రాలను అందజేస్తున్న దృశ్యం**